విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి: చైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక అన్నమయ్య సర్కిల్ నందు (ఆల్ ఇండియా రేడియో వెనకాల) వున్న ప్రభుత్వ గ్రేడ్ -1 శాఖా గ్రంథాలయం తిరుపతి, బాలల గ్రంథాలయం, ఎమ్మార్ పల్లి లతో కలిపి చిత్తూరు ఉమ్మడి జిల్లాలోని 69 గ్రంథాలయాల్లో శిబిరాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నైనార్ మధుబాల ఆధ్వర్యంలో నందు 08-05-2023 నుండి 16-06-2023 వరకు ఉదయం 8.00 నుండి 12.00 వరకు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.6 నుండి 10వ తరగతులలో చదువుచున్న విద్యార్థులకు యోగ, మెడిటేషన్, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రామా, నాటికలు, ఇంగ్లిష్ గ్రామర్, చెస్, క్యారమ్స్ , సంగీతం మరియు ఇతర అంశాలపై ఉచితముగా శిక్షణ ఇప్పించి ప్రతివారం విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని, అలాగే పిల్లలు గ్రంథాలయాలకు వచ్చేలా, పిల్లలలో పుస్తక పఠనంతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా మరియు వారిలో సృజనాత్మకతను పెంచే కృషిలో భాగంగా ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం వారు వారి పిల్లలను ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనేల ప్రోత్సహించ వలసినదిగా కోరారు. కావున తిరుపతి పట్టణం నందలి 6 నుండి 10వ తరగతిలలో చదువుచున్న, ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనుటకు ఆసక్తి వున్న విద్యార్థిని, విద్యార్థులు ఎవరైనా గ్రందాలయాధికారి ఫోన్ నెంబర్ -9912189869కి ఫోన్ ద్వారా (లేదా) శాఖా గ్రంథాలయం, తిరుపతికి వచ్చి వారి పేర్లను నమోదు చేసుకోవలసినదిగా తెలిపారు. ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పై తెలిపిన అంశాలలో శిక్షణ ఇవ్వదానికి ఆసక్తిగల టీచర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలు ఇంకనూ ఎవరైనా ఉచితముగా శిక్షణ ఇచ్చే వారు (రిసోర్స్ పర్సన్స్) గ్రంథాలయాధికారికి ఫోన్ ద్వారా వారి వివరములు తెలుపవలసినదిగా తెలియ చేయడమైనది.

డాక్టర్ సీఆర్. రెడ్డి సేవలు మరువలేనివి

- తిరుపతి ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర - గూడూరు : ప్రజా డాక్టర్ గా పేరు పొంది పేద ప్రజలకు డాక్టర్ సిఆర్ రెడ్డి అందించిన సేవలు మరువలేనివని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తిరుపతి ఎంపి గురుమూర్తి వెల్లడించారు. బుధవారం గూడూరు పట్టణంలోని డాక్టర్ సిఆర్. రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు ప్రాంతంలో వైద్య పరంగా పేద ప్రజలకు డాక్టర్ ని ఆర్ రెడ్డి అందించిన సేవలు మరువలేనివని విద్యా సంస్థలు స్థాపించి పేదలకు విద్యను అందించారని తెలిపారు. డాక్టర్ సిఆర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆనంతరం తిరుపతి ఎంపీ గురుమూర్తి, స్థానిక సంస్థల ఎమ్మెల్సి మేరిగ మురళి, గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ సీఆర్. రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చేవూరు విజయ మోహన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి సునీల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చండీ హెూమం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీ సాయి సత్సంగ నిలయం విజయదుర్గ ఉపపీఠంలో బుధవారం శ్రీ చక్ర ప్రతిష్ట 15వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ ఏర్పాటు చేసి శ్రీదుర్గా సప్తసతి పారాయణ సహిత చండీ హెూమం పూర్ణాహుతిని నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సాయి సత్సంగ నిలయం సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కోట ప్రకాశం దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ చైర్పర్సన్, వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కల్పలత, కోడూరు మీరా రెడ్డిల కుమార్తె వివాహం సంధ్భంగా బుధవారం గూడూరు జాతీయ రహదారి సమీపంలో ఉన్న దివ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఫంక్షన్ లో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట వైసిపి పార్టీ చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

హనుమంత్ వాహనంపై కోనేటిరాయుడు

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని కీలపట్లలో వెలసిన కోనేటిరాయుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామీ వారు హనుమాన్ వాహనం పై పురవీధుల్లో విహరించారు. అనంతరం వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టీటీడీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న వార్షికోత్సవ భాగంగా ఉత్సవాలు నిర్వహించారు.

శేషవాహనం పై బ్రమ్హోత్సవములలో స్వామి వారు



విశాలాంధ్ర-చిల్లకూరు: కలవకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రమ్హోత్సవములలో మంగళవారం రాత్రి నరసింహస్వామి వారు శేషవాహనఃలో భక్తులకు కనువిందుగా దర్శనమిచ్చారు. పెరికల గోపాలయ్య , సుబ్బమ్మ లు ఉభయకర్తలుగా వ్యవహరించారని ధర్మకర్తల మండలి ఛైర్మన్ కందల ఆనందరావు తెలిపారు. బుధవారం రాత్రి హనుమంతవాహనంపై నరసింహస్వామి దర్శనమిచ్చారు. గూడూరు సిఆర్ రెడ్డి ఆసుపత్రి యాజమాన్యం ఉభయకర్తలుగా వ్యవహరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తెలిపారు. అదిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులందరికి తీర్థప్రసాదాలను అందచేసారు.

కోడూరు మీరారెడ్డి కుమార్తె వివాహానికి రాష్ట్ర మంత్రి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు జాతీయ రహదారి సమీపంలోని దివ్య ఫంక్షన్ హాలులో వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ కోడూరు కల్పలత దంపతుల వివాహ వేడుకలకు బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, సుబహాన్, పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

నీటిగుంటలో పడి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా గూడూరు రూరల్ మండలంలోని తాళమ్మ గుడి సమీపంలో ఉన్న నీటి గుంటలో పడి మనుబోలు మండలం వీరంపల్లి గ్రామానికి చెందిన కూకర్ల ప్రణీత్(21) మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. మృతుడు గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో సివిఎస్ఈ విభాగంలో ఇంజనీరింగ్ రెండో రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు అందింది.

నకిలీ పట్టాల డొంక కదులుతోంది...!

అల్లూరయ్య నుంచి మరో 1,300కు పైగా పట్టాలు స్వాధీనం

అక్రమాల్లో ఇంటి దొంగలు, మాజీ కౌన్సిలర్ల హస్తం

నోరు మెదపని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-తొట్టంబేడు : శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్ లో నకిలీ పట్టాల డొంక కదులుతోంది. పురపాలక సంఘం కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా పనిచేసే అల్లూరయ్య నుంచి మంగళవారం 309 నకిలీ పట్టాలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తరువాత అల్లూరయ్య ఇచ్చిన సమాచారం మేరకు రాజీవ్ నగర్ లోని ఓ ఇంటి నుంచి మరో 1,300కు పైగా నకిలీ పట్టాలు రెవిన్యూ, పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ నకిలీ పట్టాల రాకెట్ లో రెవిన్యూ, పురపాలకశాఖకు చెందిన ఉద్యోగులతో పాటు కొంతమంది మాజీ కౌన్సిలర్లు, అధికార పార్టీ నేతల హస్తం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. నకిలీ పట్టాల వివరాలు మీడియాకు చెప్పకుండా రెవిన్యూ, పోలీసులు సమాధానం దాటవేయడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్ లో పురపాలక ఉద్యోగి అల్లూరయ్య ఇంటిపై మంగళవారం రెవిన్యూ, పురపాలక, పోలీసులు ఉమ్మడిగా దాడి చేసి 309 ఇంటి పట్టాలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తరువాత అల్లూరయ్యను శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు విచారణలో అల్లూరయ్య విస్తు పోయే నిజాలు చెప్పినట్లు సమాచారం. అల్లూరయ్య పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి పొద్దు పోయాక రాజీవ్ నగర్ లో మరో ఇంటిని పోలీసులు, రెవిన్యూ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 1,300కు పైగా ఇంటి పట్టాలు వారికి లభ్యమయ్యాయి. ఈ పట్టాలపై శ్రీకాళహస్తి పూర్వపు తహసీల్దార్లు సర్దార్ బాషా, సురేంద్రబాబు, వీరాస్వామితో పాటు తొట్టంబేడు తహసీల్దారుగా పని చేసిన శంకర వరప్రసాద్ సంతకాలు ఉన్నట్లు అధికారులు కనుగొన్నారు. రెవిన్యూ శాఖ పరిధిలో ఉండాల్సిన ఇంటి పట్టాలు పురపాలక శాఖ ఉద్యోగి ఇంట్లో వందల సంఖ్యలో ఉండటంతో అధికారులు ముక్కున వేలేసుకుంటున్నారు. రెవిన్యూ, పురపాలకశాఖలో పని చేసే ఉద్యోగుల సహకారం లేకుండా ఇలా చేయడం సాధ్యం కాదని అధికారులు అనుమానిస్తున్నారు. నకిలీ పట్టాల రాకెట్ లో కొంతమంది మాజీ కౌన్సిలర్లు, అధికార పార్టీకి చెందిన వారితో పాటు ఇతరులు కొంతమంది కీలక పాత్ర పోషించినట్లు అల్లూరయ్య పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం. అల్లూరయ్య నోరు తెరిస్తే తమ పరిస్థితి ఏమిటని వీరిలో భయం పట్టుకున్నట్లు తెలిసింది. ఆ రెవిన్యూ ఉద్యోగిపై అందరికీ అనుమానం రాజీవ్ నగర్ లో నకిలీ ఇంటి పట్టాలు గుట్టు రట్టు కావడంతో శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయంలో పనిచేసే ఓ రెవిన్యూ ఉద్యోగిపై అందరికీ అనుమానాలు వస్తున్నాయి. ఉద్యోగం అడ్డం పెట్టుకుని ఆయన విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. రాజీవ్ నగర్ లో ఆయన ఒక్కో పనికి ఓ ధర నిర్ణయించాడు. విద్యుత్ కనెక్షన్ కు సర్టిఫికెట్ కావాలంటే రూ.30వేలు... ఖాళీ జాగా కావాలంటే రూ.2 నుంచి రూ.3లక్షలు నిర్ణయించాడు. రాజీవ్ నగర్ లే అవుట్ తో పాటు... రద్దు చేసిన ఇళ్ల వివరాలను

చేతిలో పెట్టుకుని ఈయన బహిరంగంగా వ్యాపారం చేస్తున్నారు. రాజీవ్ నగర్ పుణ్యమా అని ఈయన అనతికాలంలోనే రూ.కోట్లకు పడగలెత్తాడు. రాజీవ్ నగర్ ఈయనకు బంగారు గుడ్లు పెట్టే బాతుగా మారింది. ఈయన అక్రమాలు గురించి శ్రీకాళహస్తిలో కథలు కథలుగా చెబుతుంటారు. ఈయన గురించి ఓ మహిళ చేసిన ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించినా రెవిన్యూశాఖ అధికారులు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇందుకు కారణం ఆయనకు బలమైన రాజకీయ అండ ఉండటమేనని ప్రచారం ఉంది. పరమేశ్వర స్వామి పేరుతో ఇచ్చిన పట్టాల మాటేంటి...?రాజీవ్ నగర్ లో నకిలీ ఇంటి పట్టాల గుట్టు రట్టు కావడంతో తొట్టంబేడు తహసీల్దారుగా పని చేసిన పరమేశ్వరస్వామి ఇచ్చిన పట్టాల మాటేంటని శ్రీకాళహస్తి వాసులు చర్చించుకుంటున్నారు. రాజీవ్ నగర్ లో ఇంటి పట్టాలు ఇవ్వడానికి శ్రీకాళహస్తి తహసీల్దారుకు మాత్రమే అధికారం ఉంది. తొట్టంబేడు మండల పరిధిలో కొంత భూమి ఉన్నప్పటికీ... ఇళ్ల స్థలాల కోసం ఈ భూమిని సేకరించి శ్రీకాళహస్తి రెవిన్యూ శాఖకు స్వాధీనంచేశారు. అప్పటి నుంచి ఈ భూమి శ్రీకాళహస్తి రెవిన్యూశాఖ పరిధిలో ఉంది. అయితే తొట్టంబేడు తహసీల్దారుగా పని చేసిన పరమేశ్వరస్వామి పేరున ఇటీవల సుమారు 300 పట్టాలు ఇచ్చారు. ఈ పట్టాలను ఓ రాజకీయ పార్టీకి చెందిన వారు తమ అనుచరులకు ఇచ్చారు. ఇదెలా సాధ్యమైందో అధికారులకే ఎరుక. గతంలో రద్దు చేసిన ఇంటి పట్టాల వివరాలు సేకరించి... వాటికి పరమేశ్వరస్వామి పేరున పట్టాలు ఇచ్చారు. ఆ పట్టాల్లో పరమేశ్వరస్వామి సంతకం పెట్టారా...? లేక ఆయన సంతకం ఫోర్జరీ చేశారా...? అధికారులే తేల్చాలి. ఈ పట్టాల విషయం... రాజీవ్ నగర్ లో ఇళ్ల పట్టాల అక్రమ వ్యాపారం విషయం అధికారులకు తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ముక్కంటికే ఎరుక. ఎవరినీ వదలిపెట్టంరాజీవ్ నగర్లో నకిలీ ఇంటి పట్టాల రాకెట్ లో ఎంతటి వారున్నా వదలి పెట్టమని శ్రీకాళహస్తి ఆర్డీవో కేఎస్ రామారావుచెప్పారు. ఈ నకిలీ పట్టాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీపట్టా ఒకటి దొరికినా... వెయ్యి దొరికినా కఠిన చర్యలు తప్పవన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట, తిరుపతి తదితర నియోజకవర్గాల నుంచి పార్టీలకు అతీతంగా నాయకులు తరలివచ్చి ఎస్సీవి నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్సీవీనాయుడు దంపతులను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులతో ఆశీర్వచనం ఇప్పించి, ఎస్సీవీ దంపతులకు తీర్థప్రసాదాలు స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. ఇక బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు గజ పూల మాల వేసి శాలువలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కొణతనేరి సర్పంచ్ బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన కేక్ ను ఎస్సీవీ నాయుడు అభిమానుల సమక్షంలో కట్‌చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎస్సీవీకి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన కేకు ను ఎస్సీవి నాయుడు కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. వైసీపీ నాయకులు వాసుదేవ నాయు డు, దేశం నాయకులు సత్ర వాడ ప్రవీణ్, స్కిట్ మాజీ చైర్మన్ గురు దశరథన్, సత్యవేడు మాజీ ఎంపీపీ రఘునాథ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రయ్య నాయుడు, మాజీ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, బుచ్చినాయుడు కండిగా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గురునాథం, పీవీఆర్ గ్రూప్స్ అధినేత జనార్ధన్ రావు పవార్, బత్తె హేమభూషణ్ రెడ్డి తదితర ప్రముఖులు విచ్చేసి ఎస్సీవీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీవీ నాయుడు ఇంటి వద్ద నాయ కులు, కార్యకర్తలతో సందడితో పండుగ వాతావరణం నెలకొంది.పలు సామాజిక సేవ కార్యక్రమాలు: ఎస్సీవీ నాయుడు జన్మదిన పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలో పలుచోట్ల స్థానిక నాయకులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీవీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సీవీనాయుడు ప్రారంభించారు. పేదలకు అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో ఎంపీటీసీ శోభన్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమాన్ని ఎస్సీవీ దిలీప్ ప్రారంభించి రోగులకుపంపిణీచేశారు.స్థానిక పెళ్లి మండపం వద్ద మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సీవీ దిలీప్, ఎస్సీవీ కిరణ్ ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు.

ఇంటి స్థలం ఆక్రమించారయ్యా

విశాలాంధ్ర - బాలాయపల్లి : పట్టాలు ఉన్న ఇంటి స్థలం ఆక్రమించారయ్యా అని రెవెన్యూ అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని పచ్చారుచేను గ్రామానికి చెందిన పలువురు బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాల యం వద్ద ఆవేదన వ్యక్తంచేశారు.ఈసందర్భంగా దేవళ్ళ. మంగమ్మ, పసుపులేటి కమల, శైలజలు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అధికారులు 2021 జనవరి 8 వ తేది న నివేశ స్థలాలకు పట్టాలు ఇచ్చారన్నారు.ఆ స్థలాన్ని చంద్ర గిరి. రమేష్, రామయ్య లు ఆక్రమించారని పలు మార్లు రెవెన్యూ అధికారులకు తెలియ పరచిన పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు.గత ఇరవై రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రేపు ఎల్లుండు పరిశీలిస్తామంటూ చెబుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

సాగు భూమికి పట్టాలు ఇవ్వండి : సిపిఐ

బిఎన్‌కండ్రిగ తహసీల్దార్ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండలం లోని కాటూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు బుధవారం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కత్తి రవి, మండల కార్యదర్శి కత్తి ధర్మయ్యలు మాట్లాడుతూ కాటూరు రెవిన్యూ పరిధిలోని వేదాల శ్రీనివాసపురం గ్రామస్తులు సాగు చేస్తున్న భూములు సర్వే నెంబర్ 340. 341 .వి. ఎస్. పురం దళితులు సుమారు 20 సంవత్సరాల నుంచి. సాగు చేస్తున్న భూములకు పట్టాలు మహాప్రభో వారం రోజుల్లో సమస్య పరిష్కారం గాని ఎడల కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం హెచ్చరించారు,రెవెన్యూ అధికారులు దళారు లు కుమ్మక్కై నిరుపేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారు స్థానిక గ్రామంలో ఆ భూములను దళితులు పేదలు సిపిఐ అండతో సుమారు 20 సం గా దళితులు సాగు చేస్తున్న రెవెన్యూ అధికారుల పట్టాలు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు భూములు స్థానికేతరులు అనర్హులు చేతుల్లో ఉన్నాయన్నారు ఈ భూములన్నీ పేదలకుపంచడానికి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేల తిరుగుతున్నా కూడా దళితులు పైన అధికారులకు కనికరం చూపడం లేదని ఆరోపించారు, స్థానిక ఎస్సీ ఎస్టీ బీసీ భూమిలేని నిరుపేదలతో కలసి సిపిఐ రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుంద న్నారు, మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమిని ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కొరత ఉంది అందుకు రాష్ట్రవ్యాప్తంగా కోనేరు రంగారావు గారి సిఫారసులు అమలు చేయాలని మండలం లో అసైన్ మెంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కృష్ణయ్య. పీటర్. సిద్దయ్య .దాసు. వెంకటేశు రమణయ్య. మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ నగర్ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతాం

-ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ నగర్ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆయన బుధవారం రాత్రి విలేకరులతో మాట్లాడారు. రాజీవ్ నగర్ లో దొంగ పట్టాలు సృష్టించి ప్రభుత్వ స్థలాలు విక్రయిస్తున్నట్లు తన దృష్టికి రావడంతో విచారణ చేయాలని అధికారులను ఆదేశించానని చెప్పారు. అధికారుల విచారణలో పురపాలక ఉద్యోగి అల్లూరయ్య వద్ద మొదట 309 పట్టాలు దొరికాయన్నారు. అతను ఇచ్చిన సమాచారంతో అధికారులు మళ్లీ తనిఖీలు చేయగా మరో 1,321 పట్టాలు దొరికాయన్నారు. పేదల నోరు కొట్టి ఇలా ప్రభుత్వ స్థలాలు విక్రయించే వారు ఎంతటి వారైనా క్షమించే ప్రసక్తే లేదన్నారు. ఇందులో సొంత పార్టీ వారు ఉన్నా... అధికారులు ఉన్నా వదలి పెట్టమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఎవరికైనా మోసం జరిగి ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వెంటనే ఆపాలి

విశాలాంధ్ర -వెంకటగిరి: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతరేకంగా వెంకటగిరి టౌన్ కాసిపేట స్టేట్ బ్యాంక్ సెంటర్ నందు రైతు కూలీ సంఘం, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ విశాఖపట్నం ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెట్టుబడుదారి వ్యవస్థగా మారుస్తూ ఆంధ్రుల హక్కుగా ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని 2021 జనవరి 27వ తేదీన విశాఖ ఉక్కను ప్రైవేటీకరణ చేయడం సిపిఐ గా వ్యతిరేకిస్తున్నాం ప్రైవేటీకరణ ఆపల్లి ఆయన అన్నారు రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ మీద 800 రోజులుగా పరిరక్షణ పేరుతో ధర్నాలు బందులు చేస్తూ ఉంటే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది తక్షణమే విశాఖ ఒక ప్రైవేటీకరణ ఆపకపోతే ఆంధ్ర ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు ప్రజాస్వామ్య హక్కులను అమలు చేసేంతవరకు పోరాడుతామని ఆయన మాట్లాడారు అదేవిధంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లోజాన్ మాట్లాడుతూ 1971 సంవత్సరం ప్రారంభించడానికి 32 మంది విద్యార్థులు బలిదానం తోటి 67 మంది రాజకీయ నాయకులు పదవి త్యాగాల తోటి 22 వేల ఎకరాల తోటి సోవిట్ రష్యా ప్రభుత్వ సహకారంతోటి 4800 కోట్లతో ప్రారంభించిన విశాఖ ఉక్కును ఎట్టి పరిస్థితుల్లో పెట్టుబడిదారీ వ్యవస్థకు అమ్మేదానికి ఒప్పుకోమని ఎకనముల దేనికైనా సంసిద్ధం అనే ప్రజాసంఘాల నాయకులుగా ఆయన మాట్లాడారు అదేవిధంగా సిపిఐ టౌన్ సెక్రెటరీ డెక్కిలి శివ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ ఉక్కు కాపాడడానికి రాష్ట్ర ప్రజలందరూ ఏకమై పిడికిలెత్తి ముందుకు అడుగులు వేస్తామని పోరాట బాటలో నడుస్తామని ఇప్పటికే రెండుసార్లు బందులు చేసినా కూడా ే

నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో బుధవారం వల్లంకొండ సుబ్బారావు 2వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు వల్లంకొండ సురేష్ ధాతృత్వంతో 50 మందికి పేద చీరలు వెజిటేబుల్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ సభ్యుడు మాముదూరు రాధయ్య మాట్లాడుతూ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ అందుబాటులో లేకపోయినప్పటికీ ఫోన్లోనే ఈ సేవా కార్యక్రమానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయడం అభిన ందనీయమన్నారు. సంస్థను ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వల్లం కొండ సుబ్బారావు కుమార్తె సునీత అల్లుడు చిన్న రోశయ్య, మనవరాలు లక్ష్మీ ధాత్రి, ప్రగతి కుటు ంబ సభ్యులు రాజేంద్ర రెడ్డి, పీఆర్ గ్రానైట్ ప్రభాకర్ , రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్, కుమార్ నాయుడు, ఆక్వా రమేష్, ఆర్ వి కన్స్ట్రక్షన్ వెంకటకృష్ణ, నాగరాజు, తూపిలి యశ్వంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండుగగా మహా కుంభాబిషేకం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని బజారువీధిలో వెలసి ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మహా కుంభాభిషేక ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.మంగళవారం రాత్రి శివపార్వతులకు విశేష అలం కరణఏర్పాటు చేశారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.మహిళలు అమ్మవారి నామ స్మరణ చేస్తూ ప్రద ర్శించిన కోలాటం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యా ణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలక మండలి అధ్యక్షులు గాధంశెట్టి గిరిబాబు, వాయుగుండ్ల సుధాకర్, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అంతర్ రాష్ట్ర దొంగ గనిమాభాష అరెస్టు

- 92 గ్రాముల బంగారం,700 గ్రాముల వెండి స్వాధీనం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పోలీస్ స్టేషన్లో నమోదైన పలు చోరీ కేసుల్లో అంతర్ రాష్ట్ర దొంగ నిందితులు గనీమాభాష అలియాస్ భాష(23)ను స్థానిక పోలీసు అధికారులు బుధవారం అరెస్టు చేశారు.అంతరాష్ట్ర దొంగ నుంచి 92.5 గ్రాముల బంగారం,700 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నారు.స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పుత్తూరు డిఎస్పి శ్రీనివాసులు రావు, సీఐ శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్న దొంగ సొత్తును,నిందితున్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులురావు కేసు వివరాలను వెల్లడించారు.ఇటీవల సత్యవేడు మండలం సిరణంభూదూరు గ్రామంలోనూ,సత్యవేడు పట్టణంలోనూ చోరీలు జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి సూచనలు మేరకు చోరీలపై దర్యాప్తు జరపడానికి సీఐ శివకుమార్ రెడ్డి,ఎస్సై పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు.ఈ క్రమంలో బుధవారం సత్యవేడు పట్టణం చెన్నై మార్గంలో ఆర్వీఆర్ వే బ్రిడ్జి వద్ద ఎస్సై పురుషోత్తం రెడ్డి వాహనాలు తనిఖీ చేశారన్నారు.ఇందులో భాగంగానే తమిళనాడు నుంచి సత్యవేడు వైపు వస్తున్న ఆటోను ఆపి తనిఖీ చేసి ఒకరిని అదుపులో తీసుకున్నామన్నారు. విచారణలో దొంగతనం చేసినట్టు తేలడంతో అదుపులోకి తీసుకున్న వ్యక్తి చెన్నై కొరుకుపేట జె జె నగర్ కాలనీకి చెందిన గనిమాభాషగా గుర్తించామన్నారు.నిందితుడు నుంచి 3,58,000 రూపాయలు విలువచేసే దొంగ సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఇందులో బంగారానికి సంబంధించి 24 గ్రాముల సరుదు,24 గ్రాముల రెండు జతల కమ్మలు,8 గ్రాముల మాటీలు,12 గ్రాముల రెండు ఉంగరాలు,24 గ్రాముల చైను, 700 గ్రాముల వెండి ఉన్నట్టు ఆయన వివరించారు.పట్టుబడిన అంతరాష్ట్ర దొంగ గనిమాభాషపై తమిళనాడు కొరుకుపేట మీంజూరు, ఆంధ్రాలో సైదాపురం,గూడూరు,మనబోలు, చిట్టమూరు,ఓజలి,పెళ్లకూరు తదితర ప్రాంతాల్లో ఈ నిందితుడు పైకేసులు ఉండటం వల్ల జైలుకెళ్ళినట్టు చెప్పారు.దొంగతనాలపై గృహ యజమానులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా బయటకు వెళ్లాలంటే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే నిఘా పెట్టడానికి వీలు ఉంటుంది అన్నారు. కాగా చోరీ కేసులను ఛేదించి దొంగ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఎస్సై పురుషోత్తం రెడ్డికి,ఏఎస్ఐ చంద్రశేఖర్ నాయుడు, శివకుమార్,ప్రతాప్,హనుమంతయ్య,కుప్పారావు,శివకుమార్ నరేష్ కుమార్లకు డీఎస్పీ శ్రీనివాసులు రావు ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

పాఠశాలకు అనుమతి లేదు : ఎంఇఓ

విశాలాంధ్ర-వెదురుకుప్పం : మండలంలోని భారతీయ విద్యా మంధిర్ అనే పాఠశాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి గుర్తింపు లేదని మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య ఒక ప్రకటనలో చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ఆ పాఠశాలలో చేర్పించవద్దన్నారు.అలా చేర్పిస్తే సర్టిఫికెట్లు రావు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు రావన్నారు. పిల్లల చదువులకు ఆటంకం కలుగుతుందన్నారు. కావున తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి కుటుంబానికి పని కల్పించండి

విశాలాంధ్ర - పాలసముద్రం: ఉపాధి హామీ పథకం కింద అడిగిన ప్రతి ఒక్క కుటుంబానికి పని కల్పించాలని ఏపీ డి సుబ్రమణ్యం అన్నారు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాడు ఎంపీ డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధి సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఎస్సి ఎస్టి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా వారికి పనులు కల్పించాలన్నారు అదేవిధంగా రైతులకు కూడా తోటలు పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో బాల ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి: జడ్పీ సీఈవో

విశాలాంధ్ర -చిత్తూరు:జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లాల అధికారులను ఆ జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు బుధవారం ఆయన గత ఆర్థిక సంవత్సరం సంబంధించి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో మంజూరైన పనుల కు సంబంధించి పురోగతిపై ,కోర్టు, సమాచార హక్కు చట్టం వ్యవహారాలు తదితర సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని లక్ష్యంతో జిల్లా పరిషత్తు ముందుకు పోతున్నదని తెలిపారు.. ఇప్పటివరకు మంజూరైన పనులను సత్వరమే పూర్తి చేసి ప్రతి నెల ప్రగతి నివేదికలు , సమీక్షలు. సచివాలయం సిబ్బంది యొక్క పనితీరు అటెండెన్స్ మండలం పరిధిలోని అధికారులు పనితీరు పై సమీక్షించడం జరిగిందన్నారు.జిల్లా పరిషత్ ద్వారా 60 కోట్ల రూపాయలు, జనరల్ ఫండ్స్ ద్వారా 40 కోట్ల రూపాయల వరకు పనులు మంజూరు చేయడం జరిగింది అన్నారు.. ఇప్పటివరకు మంజూరు చేసిన పనులన్నీ ఈ నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు . వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు .

గోవిందమ్మకు ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర పెద్దపంజాణి : మండలం లోని నిడిగుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి గారి తల్లి గోవిందమ్మ బుధవారం పరమపదించారు సమాచారం తెలుసుకున్న పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ బుధవారం మోహన్ రెడ్డి గారి స్వగ్రామమైన నిడిగుంటకు చేరుకుని వారి తల్లి గారి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు ఆమె ఆత్మ శాంతి చేకూరాలని తెలిపారు అనంతరం మోహన్ రెడ్డి గారిని ఓదార్చి ధైర్యం గా ఉండాలని చెప్పారు దేవుడు వారి కుటుంబానికి మనో ధర్యం ఇవ్వాలని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా: ఎంపిడిఓ

విశాలాంధ్ర పెద్దపంజాణి : మండలంలో ఉపాదిహామి పనులు అజరామంగా జరుగుతున్నాయని, పని కావల్సినవారికి తగినంత పనికల్పించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అదికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. చలమంగళం పంచాయతీ పరిదిలో కొత్తముద్దేపల్లి, ఒడ్డూరు గ్రామాలలో జరుగుతున్న చెరువు, మట్టిరోడ్డు పనులను తనిఖీ చేసి ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న వేతనదారులతో మాట్లాడారు. సంధర్భంగా వేతనదారులు పని జరుగుతున్న ప్రదేశాలలో ఫస్ట్ ఎయిడ బాక్సులు కావాలని, త్రాగునీరు సదుపాయం కల్పించాలని, వేసవిఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున నీడ సౌఖర్యం కల్పించాలని, గునపం, గడ్డపార తదితర పనిముట్లు అందజేయాలని ఎంపిడిఓను కోరారు. స్పందించిన ఎంపిడిఓ మండలంలో ఉపాదిహామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, త్రాగునీరు సదుపాయం తక్షణమే ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఉపాదిపనులు జరుగుతున్న ప్రదేశాలలో సౌఖర్యాలు, వేతన దారుల పనిముట్లు విషయంలో ఉన్నతదికారులతో మాట్లాడతానన్నారు. కొత్తముద్దేపల్లి గ్రామంలో లక్షల రూపాయిల ఎస్టిమేషన్ తో జరుగుతున్న చెరువు పనులలో 78 మంది వేతనదారులను, ఒడ్డూరు గ్రామంలో 4 లక్షల రూపాయిలతో జరుగుతున్న మట్టిరోడ్డు పనులలో 57 మంది వేతనదారులను తన తనిఖీలో గుర్తించారు. కార్యక్రమంలో క్షేత్రసహాయకులు వి.యస్ కృష్ణ, మేట్లు దొరస్వామి, ఆనంద్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు

అధికసంఖ్యలో కేసుల పరిష్కారానికి అందరు సహకరించాలి

సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ శ్రీనివాసరావు స్పష్టం

పలమనేరు - విశాలాంధ్ర : అధికసంఖ్యలో కేసుల పరిష్కారానికి అందరు సహకరించాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ శ్రీనివాస రావు అన్నారు. ఆమేరకు పట్టణంలోని సబ్ కోర్ట్ నందు పలమనేరు డీ ఎస్ పీ.సుధాకరరెడ్డితో పాటు కోర్ట్ పోలీస్ సిబ్బందితో జాతీయ మెగాలోక్అధాలత్ పై ముదస్తు సమావేశాన్ని జడ్జ్ అధర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ..గతంలో జరిగిన లోక్ అదాలత్ లో అందరి సహకారంతో ఎక్కువ స్థాయిలో పెండింగ్ లో వున్న పలు రకాల కేసులను పరిష్కరించామన్నారు. అదేవిధంగా మే నెల 13 వ తేదీన శనివారం జరగ బోయే జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఎక్కువ శాతం రాజీ మార్గంలో కేసుల పరిష్కారానికి ఇరు పార్టీలు ఆవేశాలకు గురికాకుండా సమన్మాయంతో కలిసేందుకు పోలీసుశాఖ బార్ అసోసియేషన్ సభ్యులు తమ వంతు సహాయసహకారాలు అందించి మెగాలోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు.

బిస్మిల్లా ఆటో స్పేర్ పార్ట్స్ ను కాల్చివేసిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

- ఒక టాటా ఇండికా విస్టా కారు స్వాధీనం

పలమనేరు - విశాలాంధ్ర : పలమనేరు టౌను ఎంబి టీ రోడ్డు మర్కస్ కాంప్లెక్స్ లో ఉన్న బిస్మిల్లా ఆటో స్పేర్స్ పార్ట్స్ ను కాల్చివేసిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చోటుచేసుకుంది. డీఎస్పీ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఎస్సై సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వీరి ముగ్గురిని పట్టుకోవడం జరిగింది. సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా... 29వ తేదీ అర్ధరాత్రి సమయంలో బిస్మిల్లా ఆటో స్పేర్ పార్ట్స్ కాల్చివేసిన సంఘటనకు సంబంధించి న ముగ్గురు వ్యక్తులు చిత్తూరు టౌను అశోక పురం చెందిన బషీర్, ఇమ్రాన్, స్నేహితులైన జావిద్ ను శంకర్ను ఎక్కించుకొని వచ్చి బిస్మిల్లా ఆటో స్పేర్స్ పార్ట్స్ రూమును పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన ప్రమాదంలో పెట్రోల్ కారు పై పడింది కారు కూడా వెనుక భాగం పూర్తిగా కాలింది పై అనిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. బిస్మిల్లా ఆటో స్పేర్స్ పార్ట్స్ యజమానులైన ఇద్దరూ ఆస్తుల కోసం గలాటా పడడం జరిగిందన్నారు. అన్న తమ్మునికి ఆస్తిలో ఆటో స్పేర్ పార్ట్స్ లో డబ్బుల మధ్య వివాదం తలెత్తిందన్నారు. ఇందులో శంకర్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురిని కోర్టులో హాజరు పరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేస్తే

ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవు

- సిపిఐ,సిపిఎం జిల్లా కార్యదర్శులు హెచ్చరిక చిత్తూరులో రాస్తారోకో

విశాలాంధ్ర -చిత్తూరు: విశాఖపట్నం లోని ఉక్కు కర్మగారాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రైవేటు పరం చేయడానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ, సిఐటియు పిలుపుమేరకు సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో చిత్తూరు ప్రకాశం రోడ్ లో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీ చైతన్య ఏఐటియుసి గౌరవ సలహాదారులు కేమని నాయకత్వం వహించారు ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు , సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు ఉద్యమాలు చేయడమే కాకుండా 32 మంది ప్రాణ త్యాగాలు చేసి 56 మంది వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఎం ఎమ్మెల్యేలు తమ పదవులను తృణపాయంగా ఎంచి రాజీనామాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేయడానికి కంకణం కట్టుకోవడాన్ని దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలో సుమారు 30 వేల మందికి ప్రత్యక్షంగాను లక్ష మందికి పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని మోడీ ప్రభుత్వం అమ్మేస్తుంటే ప్రైవేటుపరం చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన కేసులను కొట్టించుకోవడానికి మోడీ భజన చేస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలోనే ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన పార్టీలు విశాఖ ఉక్కు కర్మాగాంధీ కర్మాగారం నిలుపుకోవడంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని వైయస్సార్సీపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేయడానికి అంగీకరిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.రాస్తారోకో కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.చైతన్య, ఏఐటియుసి ఆర్గనైజింగ్ కార్యదర్శికే. రమాదేవి లు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని బడా బడా కార్పొరేట్ శక్తులకు ప్రైవేటుపరం చేస్తూ ఫ్యాక్టరీ ని నమ్ముకున్న వేలాది మంది కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు మోడీ చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాష్ట్రంలోని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వత్తాసు పలకడం కార్మికులకు ద్రోహం చేయడం తప్ప వేరే కాదన్నారు. మోడీ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఏఐటీయూసీ, సిఐటియు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ,నాయకులు కాంజీవరం సురేంద్రన్, కె .విజయ గౌరీ , జమీలాభి, బి .కుమారి, బాలాజీ రావు,కవిత, రోజా, యస్. గుర్రప్ప, పి.రఘు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర -నగిరి : రాష్ట్రవ్యాప్తంగా సిపి ఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు చేయాలని పిలుపునివ్వడంలో భాగంగా నగిరి ఓం శక్తి టెంపుల్ బైపాస్ నందు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈరోజు నగిరి లో జరిగిన రాష్ట్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని ఆనాడు "విశాఖ ఉక్కు బి ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో సుదీర్ఘంగా పోరాటం చేసి సుమారు 32 మంది ప్రాణ త్యాగాలు చేసి, 56 మంది సిపిఐ, సిపిఎం శాసనసభ్యులు రాజీనామాలు చేసిన ఫలితంగా విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో ప్రత్యక్షంగా సుమారు 35 వేల మంది కార్మికులకు, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పించి ఆదుకుంటున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం విక్రయించడానికి కంకణం కట్టుకున్నది ,ఉక్కు పరిశ్రమ నష్టాల్లో ఉన్నదని తప్పుడు ప్రచారం చేసి నరేంద్ర మోడీ అమీషాకు అనుచరులైన ఆదానే అంబానీల కోసం విశాఖ ఉక్కు పరిశ్రమను నామమాత్రంగా అమ్మడానికి ఈరోజు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకున్నది, పరిశ్రమకు ముడి ఖనిజ సంపదను ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం తెలుగు ప్రజలపై పెత్తనం చాలా ఇస్తున్నది, రాష్ట్ర రాష్ట్ర విభజన సందర్భంగా విభజన చట్టంలో హామీలను అమలుపరచకుండా పోలవరాన్ని పూర్తి చేయకుండా కడప ఉక్కు పరిశ్రమని, ప్రత్యేక హెూదా ఇవ్వకుండా మోసం చేసిన బిజెపి ప్రభుత్వం ఆంధ్ర ప్రజలపై మనోభావాలు దెబ్బతీస్తున్న మోడీ విధానాలకు మన రాష్ట్రంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు వత్తాసు పలుకుతున్నారు. లవకుశ లోకసభకు ఎన్నికైన 25 మంది ఎంపీలు రాజ్యసభ ఎంపీలు కనీసం కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయలేని చేతకాని పరిస్థితుల్లో ఉన్నారు.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ని కాపాడుకోవడానికి ఆంధ్ర ప్రజల పక్కన ఉంటారా లేదా బీజేపీ పక్కన ఉంటారా తేల్చుకోవాల్సింది రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు ఈరోజు కమ్యూనిస్టు పార్టీలు ప్రజాసంఘాలు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు వ్యక్తులకు ప్రైవేటుపరం చేయకూడదని చేస్తున్న పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ రోజు , రాస్తారోకో కార్యక్రమాలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ బాషా మురళి దాము రెడ్డి ఏఐటియుసి పట్టణ నాయకులు సత్తార్ రూప్ కుమార్ నాగరాజు మోహన్ సిరావుద్దీన్ యూనిస్ అశోక్ రాజేంద్ర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన గంగమ్మ జాతర

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని సీడీ కండ్రిగ గ్రామంలో మంగళవారం నుంచి జరుగుతున్న నడవీధి గంగమ్మ జాతర బుధవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా మంగళ వారం ఉదయం అమ్మవారికి ప్రీతికరమైన అంబలి సమర్పణతో ప్రారంభమైన జాత ర ప్రారంభ మైన నడివీధి గంగమ్మ జాతర బుధవారం అమ్మవారిని జల్దితో ముగిసింది. ఈ సందర్భంగా అమ్మవారిని మంగళవారం రాత్రి పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుదరంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి గ్రామ వీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం ఉదయం అమ్మవారిని నడివీధిల్లో కొలు దీర్చి కుంభం సమర్పించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జాతరను పుష్కరించుకుని అమ్మవారి ఆలయాన్ని, గ్రామ వీధులను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామ పెద్దలు ప్రత్యేక బందో బస్తులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్న నడివీధి గంగమ్మ అమ్మవారు.

ఆలరించిన అర్జున తపస్సు

విశాలాంధ్ర - కార్వేటినగరం: అమ్మపల్లి వద్ద జరుగుతున్న శ్రీద్రౌపదీ దేవీ సమేత ధర్మరాజుల వారి 29వ మహా భారత వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన అర్జున తపస్సు భక్తులను ఎంతో ఆకట్టుకుంది. వేకువ జామున అర్చకు లు స్వావారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ద్రౌపదీదేవీ ఉత్సవ మూర్తితో పాటు శ్రీకృష్ణ, భీమ, అర్జున, నకుల, సహదేవుల ఉత్సవ విగ్రహాలను గ్రామవీధులో ఊరేంగించారు. అనంతరం 12 గంటలకు ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అర్జున తపస్సుమాను వద్దకు చేరుకున్న అర్జున వేషదారి అర్జున తపస్సు ఘట్టానికి సంబంధించిన పద్యాలను ఆలపిస్తూ తపస్సుమాను అదిరోహిస్తూ వెంట తీసుకెళ్ళిన వీబూతి, నిమ్మ పళ్లను భక్తులపై విసిరారు. దీంతో వీబూది, నిమ్మపళ్ల కోసం భక్తులు ఎగబడ్డారు. ఈ క్రమంలో భాగంగా సంతానం లేని మహిళలు సంతానం కోసం తడి బట్టలతో తపస్సు మాను చుట్టూ వరపడ్డారు. అర్జిన తపస్సు ఎ సంబందించిన ఘటాన్ని బాగవతారిణి సుమతి భక్తులకు కనులకు కట్టినట్లు వివరించారు. అర్జున తపస్సు కార్యక్రమానికి అమ్మపల్లి గ్రామస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు.

గంగమ్మ గుడిలోప్రత్యేక పూజలు

పలమనేరు - విశాలాంధ్ర: పట్టణంలో ప్రసిద్ధిగాంచిన తిరుపతి గంగమ్మ దేవస్థానం నందు బుధవారం సాయంకాలం బలిజ సంఘం ట్రెజరర్ వాసు మిత్ర బృందం చే గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్నివంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ గంగమ్మ గుడి చైర్మన్ అమ్ములు, వాసు, మోహన్, కోటి, డాక్టర్ జనార్దన్, జానకి, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ మురళి, శ్యామ్, విజయ్, శ్రీధర్, పుష్పాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విల్ చైర్ అందించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని కేఎం పురం అరుంధతి వాడకు చెందిన గజేంద్ర కు వీల్ చైర్ అందించి మన మానవత్వం చాటుకున్న జనసేన జీడి నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు పొన్న యుగంధర్, చాలా రోజులుగా నడవలేని స్థితిలో ఉన్న గజేంద్ర ను గుర్తించి నిరుపేద కుటుంబంలో జీవనం గడిచేవారు.కష్టలో ఉన్న గజేంద్రను ఆదుకోవాలని జనసేన పార్టీ ప్రధాన లక్ష్మని తెలిపారు.ఒకసారి పవన్ కళ్యాణ్ కి అవకాశం ఇవ్వండి రాష్ట్రం అభివృద్ధి చెందే విధంగా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, సురేష్ రెడ్డి, సెల్వి, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి,మండల కార్యదర్శిలు మధు, నవీన్, వినోద్,మోహన్,జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ కమిటీ కార్యదర్శి మీనా, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతర్లకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర- చిత్తూరు:చిత్తూరు లో వీధి వీధి లో నిర్వహించే జాతరలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరిని చిత్తూరు డిఎస్పి శ్రీనివాస్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.డీజే లకు రికార్డింగ్ డాన్సులకు ఎలాంటి అనుమతులు లేవనిశాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేస్తే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతరను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలిని,ప్రజలకు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారురానున్న గంగమ్మ జాతర పండుగ సందర్భంగా ఎవరైతే గంగమ్మను ప్రతిష్టిస్తారో వారు ముందుగానే వారి పరిదిలోని పోలీస్ స్టేషన్ లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. జాతరను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి. ముఖ్యంగా రాత్రి సమయాలలో ప్రజా శాంతికి ఎటువంటి భంగం వాటిల్లకుండా చూసుకోవాలి. జాతర మొదలైనప్పటినుండి ముగిసే వరకు ఆర్గనైజర్లు పూర్తి భాద్యత వహించాలి. ఈ నియమాలను ఎవరైనా అతిక్రమించిన వారి పై జాతర నిర్వహిస్తున్న ఆర్గనైజర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

రెవెన్యూఅంశాలపైతహసీల్దార్లు సత్వరమే స్పందించాలి

- తహసిల్దార్లను ఆదేశించిన కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు : మండల స్థాయిలో రెవెన్యూ అంశాలపై తహసిల్దార్లు వెంటనే స్పందిం చాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆదేశించారు. బుధవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని తాసిల్దారులతో పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని,మొదటి విడత లో జిల్లాలో 134 గ్రామాలలో పూర్తి కాబడిందని, ఈ 134 గ్రామాలలో సర్వే రాళ్ల నాటే ప్రక్రియను ఈనెల 10వ తేదీ లోపు పూర్తిచేయాల నన్నారు.. మొదటి విడత లో 1,44,320 స్టోన్ ప్లాంటేషన్ చేయ వలసి ఉండగా , ఇప్పటి వరకు 88,855 సర్వే రాళ్ల ను నాటడం జరిగిందని,మిగిలిన సర్వే రాళ్ల నాటే ప్రక్రియ ను త్వరిత గతిన పూర్తి చేయాల న్నారు. భూముల స్వచ్ఛీ కరణకుసంబంధించిన మొదటి విడత లో 134 గ్రామాల్లో పూర్తి కాగా, రెండవ విడత లో 54 గ్రామాల లో ప్రారంభించామని, అర్బన్ మినహా జిల్లా లో అన్ని గ్రామాలలో భూముల స్వచ్ఛీ కరణ చేపట్టాలని తెలుపుతూ.. ఎన్నో ఏళ్ళు గా ఉన్న భూ సమస్యలపరిష్కారానికి చేపట్టిన రీ సర్వే కార్యక్రమం నకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనన్నారు.జిల్లా లో ఎస్ సి,ఎస్ టి హ్యాబిటేషన్ లలో కొత్త గా గుర్తించిన స్మశాన వాటిక లకు హద్దుల తో పాటు, గతంలో ఉన్న స్మశాన వాటిక లకు కూడా హద్దులు నిర్ణయించాలని ఈ అంశానికి సంబంధించి పూర్తి ప్రక్రియ ను ఈ నెల 15 లోపు పూర్తిచేయాలన్నారు.స్మశాన వాటిక లకు దారి సమస్య ఉన్న చోట దారి ఏర్పాటు చేయాలనన్నారు.ఈ నెల 13 న లోక్ అదాలత్ కలదని, తహసీల్దార్ వారి పరిధిలో రెవెన్యూ కు సంబంధించిన కేసులనుపరిష్కరించుకునేందుకు కృషి చేయాలన్నారు.స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ల ఏర్పాటు కు అవసర మైన భూమిని గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసి శ్రీనివాసులు, డిఆర్ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

4,5వ తేదీలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 293వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 293వ జయంతి ఉత్సవాలను మే 4, 5వ తేదీల్లో తిరుపతి, తరిగొండలో వైభవంగా నిర్వహించనున్నారు. మే 4వ తేదీ తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10 గంటలకు తొండవాడకు చెందిన శ్రీకృష్ణారెడ్డి తిరుపతికి చెందిన డాక్టర్ యువశ్రీ, డాక్టర్ నాగోలు కృష్ణారెడ్డిలచే సాహితి సదస్సు, సాయంత్రం 6.30 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే గాత్ర సంగీతం జరుగనుంది. మే 5వ తేది ఉదయం 9 గంటలకు తిరుపతి ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విగ్రహానికి పుష్పాంజలి సమర్పిస్తారు. అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే సంగీత సభ, ఉదయం 11.30 గంటలకు హరికథ పారాయణం జరుగనుంది. సాయంత్రం 6.30 గంటలకు ఎస్వీ సంగీత నృత కళాశాల ఆధ్యాపకులచే నృత్య కార్యక్రమం జరుగనుంది.మే 4వ తేది తరిగొండ శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయ ప్రాంగణంలో పుష్పాంజలి, గోష్టి గానం , హరికథ నిర్వహిస్తారు. మే 5వ తేది ఉదయం 9 గంటలకు శ్రీ లక్ష్మీ నృసింహస్వామివారి కళ్యాణం, సాయంత్రం సంగీత సభ, హరికథ జరుగనుంది.

రేపు తిరుమలలో పౌర్ణమి గరుడసేవ

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలో మే 5వ తేదీ శుక్రవారం పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా తిరుమలలో గరుడసేవ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడ వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

వైకాపాను తిరిగి అధికారంలోకి తీసుకొస్తాం

- నియోజకవర్గ పరిశీలకురాలు షమీం అస్లాం

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: రాష్ట్రంలోని వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని తిరిగి మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని అందుకోసం నాయకులు, కార్యకర్తలు తో కలిసి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పూతలపట్టు నియోజకవర్గ పరిశీలకురాలు షమీం అస్లాం అన్నారు. పూతలపట్టు నియోజకవర్గానికి పరిశీలకురాలుగా నియమితులైన ఆమెను బంగారుపాళ్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారే సోమశేఖర్ ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రకటించి నాయకులందరితోను కలిసి పనిచేసి తిరిగి జగన్ ను ముఖ్యమంత్రిని చేయాలన్న దృఢ సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. తనను పరిశీలకురాలుగా నియమించేందుకు కృషిచేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు ఆనంద పార్థసారథి ,స్థానిక ఎంపీటీసీలు హేమచంద్ర, మొగిలయ్య, రాగి మాను పెంట సర్పంచ్ శ్రీహరి, నాయకులు బయ్యా రెడ్డి కిషోర్ కుమార్ రెడ్డి, రఘుపతి రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు పాడి ఆవులు మృతి

గంగాధర్ నెల్లూరు - విశాలాంధ్ర: పిడుగుపాటుకు పాడి ఆవులు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది బుధవారం సాయంత్రం కురిసిన వానకు వెజ్ పల్లి గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి పొలం దగ్గర ఉన్నట్టుండి పిడుగు పడడంతో రైతుకు చెందిన రెండు పాడి ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి ఈ సంఘటనతో రైతు జీవనాధారం కోల్పోయారు వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

PALAMANER MUNICIPALITY
'e'Procurement Tender Notice

Roc No. 155/2013/E1 Date: 28.04.2023
Tender Notice Nit No. 01 to 03,79/2023-24 Rs. 16.95 Lakhs
1. No. of Works SFC Grant & General Funds : 04 NO
2. T.S Amount/E.C.V. Amount : 16.95.00 Lakhs
3. Bid Document Downloading Start Date : 28.04.2023 at 4.30. P.M
4. Bid Document Downloading End Date : 16.05.2023 at 5.00 P.M
5. Bid Document Submission Closing Date :16.05.2023 at 5.00 P.M
6. Price Bid Opening Date : 16.05.2023 at 5.01 P.M
7. Mane & Address of the Concerned Officer
Commissioner, Palamaner Municipality, Palamaner - 517408.
Further details can be seen @ 'e'Procurement market place at https://tender.apeprocurment.gov.in from 28.04.2023 at 4.30 P.M
Commissioner, Palamaner Municipality

విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే ....

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం తప్పదు

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు హెచ్చరిక

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు నినాదంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు కార్పోరేటర్లకు అమ్మితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు తీవ్రంగా హెచ్చరించారు . బుధవారం వామపక్షాలు , ట్రేడ్ యూని యన్‌ల ఆధ్వర్యం లో జాతీయ రహదారుల దిగ్బంధం కార్యక్రమంలో భాగంగా తిరుపతి లో తనపల్లి హై రోడ్డు సర్కిల్ వద్ద సీపీఐ,సీపీఎం , ఎఐట యుసి ,సిఐటియులు సంయుక్తంగా గంట పాటు రాస్తారోకో నిర్వ హించారు . ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానా యుడు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి చేరని ద్రోహం చేసిందని పైగా అన్ని రకాల లాభాలు చేకూర్చే విశాఖ ఉక్కు పరిశ్రమను కార్పొరేట్ శక్తులైన పోస్కో కంపెనీకి అమ్మేయాలని చూడడం దారుణం అన్నారు విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెడితే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకరించడం అత్యంత బాధాకరం అన్నారు జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం సిగ్గుశరం ఉంటే తక్షణమే ప్రభుత్వమే విశాఖ ఉక్కును కొను గోలు చేసి కార్మికులందరికీ రక్షణగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు వామ పక్షాలు అధికారంలో ఉన్న కేరళలో కూడా ప్రభుత్వమే పరిశ్రమలను కొను గోలు చేసి కార్మిక వర్గానికి ప్రజలకు అండగా ఉంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు గత ఎనిమిది వందల రోజులు పైచిలుకు కార్మికులు విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి నిరాహార దీక్షలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి కనీసం వారికి అనుకూలంగా ఒక్క మాట కూడా ప్రకటించకపోవడం అప్ర జాస్వామిక చర్యగా ఆయన అభివర్ణించారు నరేంద్ర మోడీ రాజధాని విషయంలోనూ పోలవరం విషయం లోనూ ప్రత్యేక హెూదా విషయంలోనూ ద్రోహం చేసిన మోడీకి బయపడి ఊడిగం చేయడం జగన్మోహన్ రెడ్డికి తగదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించడం లేదు అని ప్రకటన చేయకపోతే రానున్న ఎన్నికల్లో గద్దె దింప డం ఖాయమని ఆయన స్పష్టం చేశారు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రజాస్వామిక నరహంతక పాలన చేస్తూ అన్ని రాష్ట్రాలను తమ గుప్పెట్లో పెట్టుకోవాలని ఏ రాష్ట్రం కూడా అభి వృద్ధి కానేకుండా అడ్డుకుంటూ ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ద్రో హం చేస్తున్నాడని విమర్శించారు మోడీ జగన్మోహన్ రెడ్డిలను రానున్న ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పి గద్దించుట ఖాయమని అన్నారు ఈ రాస్తారోకో కార్యక్రమంలో నివారిం చడానికి పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించి ఆందోళన కాలంలో రోడ్డుపై నుండి బలవంతంగా తొలగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.జయలక్ష్మి , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నంపెంచలయ్య ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు కే.కుమార్ రెడ్డి, కే.రాధాకృష్ణ, సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఎఐటి యుసి నగర కార్యదర్శి ఎన్‌డి.రవి, నాయుకులు ఎం రామకృష్ణ , కె పద్మనాభ రెడ్డి , సి హెచ్ శివ కుమార్ , కె వై రాజా , ఎన్ శివా, చిన్నం కాళయ్య, నాగభూ షణం , మహీంద్రా , ఎపి బాల , వెంకటేష్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా , ఎన్ మంజుల , విజయ , అఖిల,ప్రజా నాట్య మండలి జిల్లాకార్యదర్శి జె నాగరాజు,దప్పు సూరి , తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే సహించం

విశాలాంధ్ర - గూడూరు : విశాఖ ఉక్కును ప్రయివేటీకరిస్తే సహించేది లేదని వామపక్ష నాయకులు అన్నారు. బుధవారం గూడూరులోని టవర్ క్లాక్ సెంటర్ లో విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటి రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు వామపక్షాల ఆధ్వ ర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్య దర్శి షేక్. కాలేషా, సీపీఎం సెంటర్ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌కి బంగారు గుడ్డు పెట్టే బాతులాంటి దని విశాఖ ఉక్కు అన్నారు. ఉక్కు కర్మాగారాన్ని పోస్కో కంపెనీకి కట్ట పెట్టాల ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమన్నారు. ఎంతోమంది కార్మికులు, ఎంతో కాలంగా పనిచేస్తూ లాభాల్లో పనిచేస్తున్న కంపెనీకి గనులు కేటాయించకుండా కృత్రిమ కొరత సృష్టించి అప్పుల్లోకి నెట్టి అమ్మేయాలనడం సరైనది కాదన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే వినాదంతో విశాఖ ఉక్కును సాధించుకునే క్రమంలో చోటుచేసుకున్న పోరాటాల్లో దాదాపు 32 మంది పైగా చనిపోయారని గుర్తు చేశారు. అంతమంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న, విశాఖ ఉక్కును ఆ పోరాటంతో సంబంధం లేని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అమ్మతా మంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ప్రైవేటీకరణ కానీ కుండా పోరాటాలతో నిలబెట్టు కొంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సీపీఐ నాయకులు షేక్. కాలేషా, ఎఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు బివి. రమణయ్య, ఆర్. శ్రీనివాసులు, కేవీపీఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎస్. సురేష్, బి. చంద్రయ్య, శ్రీనివాసులు, మధు, బి. రమేష్, వి.భాస్కర్ రెడ్డి, ఎంబేటి చంద్రయ్య, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతుగా పుత్తూరు పట్టణంలో రాస్తారోకో

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని బుధవారం ఉదయం సిపిఐ సిపిఎం తెలుగుదేశం పార్టీ నాయకులు వారి ఆధ్వర్యంలో దేశభక్తి పేరు చెప్పి కేంద్రం బిజెపి ప్రభుత్వం దక్షిణ కొరియాకు చెందిన పోస్కో ఆదరణలకు విశాఖ స్టీల్ ప్లాంట్లను 100% అప్పజెప్పాలని కుట్రకు వ్యతిరేకంగా 800 రోజుల నుంచి ప్లాంట్ వద్ద రిలే నిరాహార దీక్షలో ఆందోళన కొనసాగిస్తున్నాయి రాష్ట్రంలో బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు రెండుసార్లు బందు నిర్వహించాయి అసలు తీర్మానాలు చేసిన ప్రజాపాయాన్ని గడచిన పెట్టడం దుర్మార్గం స్టీల్ ప్లాంట్ గతం వరకు లాభాలు నడిచింది గత సంవత్సరం కూడా 30 కోట్ల టర్న్ అవర్‌లో సాధించింది ఇటీవల కేంద్ర మంత్రి విశాఖ సందేశించినప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకపై ఉదయం ఒక మాట సాయంత్రం మరో మాట చివరికి కేంద్ర ప్రభుత్వం అమ్మేది అమ్మనేది ప్రకటించడం రాష్ట్రంలో తెలుగు ప్రజల రాజకీయ పార్టీలో మరియు ప్రజా సంఘాలు సుదీర్ఘ పోరాటాన్ని కేంద్రం అపోహసం చేయడమే ఈ నరేంద్ర చర్యలకు తీవ్రంగా ఖండించింది అమ్మాలంటే దాని విలువ పెట్టాలి దానికోసం కేంద్ర ప్రభుత్వం వేసిన కమిటీలు ప్లాంట్ లోకి రానివ్వలేదు 20 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ వాటాలను అమ్మాలని ప్రయత్నించడం ఇంతవరకు ఒక్కసాతం కూడా కారణం ముడి సరుకులు కొనడానికి డబ్బులు లేవని పేరుతో గత 15 నెలల నుంచి బ్లాస్ట్ ఫర్నిచింగ్ తో సహా అనేక ముఖ్య విభాగాలను కేంద్ర ప్రభుత్వం ఆపేసింది 30% తగ్గించింది కేంద్రం బిజెపి ప్రభుత్వం కుట్రవల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ను నష్టాల్లో ముందించింది అందుకే నూరు శాతం ఉత్పత్తి సామర్థ్యంతో విశాఖ స్టీల్ ప్లాంట్ నడపాలని డిమాండ్ చేస్తున్నాయి దేశంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్టీల్ ప్లాంట్లకు సొంత గనులకు విశాఖ స్టీల్ కు లేనందుని ఈ దుస్థితి ముడి సరుకులు లేదు మూలధనం కొరతము అధికుమించడానికి ఆసక్తి కనబరిచే వారి కోసం విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం జాతీయ అంతర్జాతీయ బిడ్డలను ఆహ్వానించింది కానీ కేంద్ర ప్రభుత్వం స్టిల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో పాల్గొనకుండా మెకానిక్ ద్వారా బిజెపి బండారం వెళ్లడైంది ఏ ప్రైవేట్ కంపెనీకి బిల్డింగ్ తగ్గిన ఆ ప్రైవేట్ కంపెనీని పోస్కో కొనేస్తుంది విశాఖ స్టీల్ను ప్రైవేటు వారికీ ఇవ్వాలని కేంద్రాల లక్ష్యం నెరవేరింది స్టీల్ రంగంలో ప్రభుత్వ రంగమే నేటికీ బలోపేతంగా ఉంది అన్ని ప్రభుత్వ స్టీల్ కంపెనీలకు వందల సంవత్సరాలు సరిపడే ఇనుప ఖనిజం పుష్కలంగా ఉంది అందుకే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఫీల్ లేదా ఎన్ఎండిసి కంపెనీలో కచ్చితంగా బిడ్లు వేయడానికి అనుమతించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్లను సాధించుకున్నంత వరకు ఐక్య ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి మహేష్ సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వెంకటేష్ జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవరత్నం నాయుడు, కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్, వైస్ చైర్మన్ ఆనంద్, మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్, పుత్తూరు పట్టణ అధికార ప్రతినిధి బాబు,పట్టణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నవీన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటేష్ గుర్రప్ప, బాలారెడ్డి సిపిఐ పార్టీ నాయకులు సెలవరాజ్ ఆచారి, గోపి, రవి, కృష్ణారెడ్డి ,భాస్కర్, రమేష్ సిపిఎం నాయకులు పురుషోత్తం, సుబ్రహ్మణ్య పిల్లాయి ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఎస్సీవీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి, మిత్ర బృందం ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని ఎస్సీవీనాయుడు స్వగృహంలో ఈ వేడుకలు జరిగాయి. ముందుగా ఆయనను గజ మాలతో ఘనంగా సన్మానించి దేవుడి చిత్రపటాన్ని అందించారు. ఎస్సీవీ నాయుడు దగ్గర కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీవీనాయుడు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకో వాలని వారు ఆకాంక్షించారు. ఆయనకు శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆశీస్సులు అన్ని వేళలా ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవనాయుడు, శోభన్ నాయుడు, సీనియర్ పాత్రి కేయులు వలిపి శ్రీరాములు, వీసీ వెంకటయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్ , విలేకరులు ధనశేఖర్, కార్తీక్ నాయుడు, బాలు, చంద్ర, మునిచంద్ర, మునిశేఖర్, జాతీయ వినియోగదారుల హక్కుల కమి షను కో-ఆర్డినేటర్ బాలాజీ రెడ్డి, మోహన్, వినయ్, వంశీ, హేమంత్, నితీష్, రవి, సుధీర్, సుభాష్, రాఘవ, శ్రీను, గోపి, ప్రతాప్, శరత్, మహేష్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్ వైపే ప్రజల చూపు

- పిసిసి ఎస్సి విభాగం కో చైర్మన్ గౌడపేరు చిట్టిబాబు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : కర్ణాటక రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించ డానికి సిద్ధంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం కో చైర్మన్ గౌడపేరు చిట్టిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కర్ణాటక రాష్ట్రంలోని దేవనహళ్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా నియమితులైన గౌడపేర చిట్టి బాబు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ కేంద్రమంత్రి కే.హెచ్.మునియప్ప విజయం కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కారల్లి, హెగ్దెల్లి, కొయిరా, విజయపురం తదితర మండలాల పరిధి లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వివరిస్తు న్నారు. తెలుగు వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను గ్యారంటీ కార్డు రూపంలో అందించి అమలు చేయడానికి నిబద్ధతతో ఉందని గౌడపేరు చిట్టిబాబు వివరించారు. కర్ణాటక రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు ప్రతినెల రూ. 3 వేలు, డిప్లమో చేసిన వారికి రూ. 1500 నిరుద్యోగ భృతి, ఇంటిలోని ప్రతి ఒక్కరికి 10 కేజీల బియ్యం, గృహలక్ష్మి యోజన కింద ఇంటిలోని మహిళలకు రూ. 2 వేలు, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ సునామీలో బిజెపి కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ఇప్పటికే బిజెపి దురహంకార, మతోన్మాద పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జెండా కర్ణాటక రాష్ట్రంలో ఎగరడం తధ్యమన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.డి.మునిరాజా పాల్గొన్నారు.

సమస్యల సాధనకు కార్మికులు సంఘటితం కావాలి

-బీసీ సంఘం నేత వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమస్యల సాధనకు కార్మికులు సంఘటితం కావాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీసీడ్స్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఐఎన్ టీయూసీ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలకులు ఎంత మారినా కార్మికుల బతుకులు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమ లేనిదే ఏ పరిశ్రమ అభివృద్ధి చెందదన్నారు. కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ పెట్టుబడిదారులు రూ.కోట్లకు పడగలెత్తుతున్నారన్నారు. తమ శ్రమతో అనేక రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్న కార్మికులు జీవితాలు మాత్రం మారడం లేదన్నారు. కార్మికులు పదవీ విరమణ పొందిన తరువాత వారి వేతనంలో కేవలం 40శాతం మాత్రమే పింఛను రూపంలో ఇస్తున్నారన్నారు. ఈ సొమ్ము వారి కుటుంబ పోషణకు ఏ మూలకు చాలడం లేదని బాలాజీ ప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు వారి వేతనంలో కనీసం 80శాతం పింఛను ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు. కార్మికులు ఐక్యంగా పోరాటం చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కార్మికుల న్యాయమైన పోరాటానికి తాను అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రత్నకుమార్, కార్యదర్శి ప్రసాద్, తిరుపతి జిల్లా అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, కార్మిక సంఘం నేతలు మునెయ్య, గురవయ్య, హరిబాబు, వరమ్మ, రమణమ్మ, గిరిజ, చెంగల్రాయులు, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డిని కలసిన డీఎస్పీ యశ్వంత్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి సబ్ డివిజనల్ నూతన పోలీసు అధికారిగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన టీడీ.యశ్వంత్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.పుట్టపర్తి డీఎస్పీగా విధులు నిర్వహించిన ఆయన చంద్రగిరి డీఎస్పీగా బుధవారం విధులు చేపట్టారు. ఇటీవల చంద్రగిరి నియోజ కవర్గ పరిధిలోని పాకాల, రామచంద్రాపురం,భాకరాపేట, ఎర్రావారిపాళెం,చంద్రగిరి, తిరుపతి రూరల్,తిరుచా నూరు పోలీస్ స్టేషన్లను కలుపుకుని నూతనంగా చంద్రగిరి సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయం ఏర్పాటు చేయించారు.కొత్తగా ఏర్పాటైన సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయంలో మొట్టమొదటి అధికారిగా యశ్వంత్ బాధ్యతలు స్వీకరించడం పట్ల సబ్ డివిజన్ పరిధి లోని పోలీసు అధికారులు, సిబ్బంది శాలువలతో సత్కరించి పుష్ప గుచ్చాలతో అభినందించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ యశ్వంత్ ఎమ్మెల్యే చెవిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

పేదల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి

విశాలాంధ్ర-కోట : వైకాపా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. కోటలోని శిథిలావస్థ భవనాలను ఆయన బుధవారం పరిశీలించారు.ఈ సం దర్భంగా కోటలోని శిథిలావస్థ భవనాలైన ఎస్సీ బాలుర వసతి గృహం,బీసీ బాలికల వసతి గృహాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తొలగించి అక్కడ అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తామన్నారు అందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపామన్నారు.కోట బాలికల బీసీ వసతి గృహాన్ని తొలగించి అవసరం మేరకు ఆక్రమణల్లో తొలగిస్తున్న వినాయకుడి గుడి,ఎన్ సి ఆర్ పార్కు, గ్రంథాలయాన్ని నిర్మిస్తామన్నారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలో పంపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్ రెడ్డి,నాయకులు మోబిన్ భాష,సాయి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సొసైటీలో బుధవారం చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామ బడుగు బలహీన వర్గాల మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామంలో మంచినీటి సమస్య, రహదారుల సమస్య, ఫించన్ల తొలగింపు తదితర అంశాలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

13500 మంది సభ్యులను చేర్చాలి : ఏపిఎం రత్నయ్య

విశాలాంధ్ర-కోట: మండలంలోని 13500 మంది పొదుపు సంఘాల సభ్యులను లోకో యాప్ లో నమోదు చేయాలని ఎంపీడీవో భవాని,ఏపిఎం రత్నయ్య పిలుపునిచ్చారు.కోటలోని వైయస్సార్ క్రాంతి పదం కార్యాలయంలో బుధవారం లోకో యాప్ పై మూడు రోజుల శిక్షణా తరగతులను ఎంపీడీవో భవాని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్ణీత కాలంలో నమోదు ప్రక్రియను పూర్తి చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో సీసీలు,ఈవో ఏలు,తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ జాతరలో ఎన్.సి.సి.విద్యార్థులు సేవలు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట గ్రామ దేవత పోలేరమ్మ జాతరలో బుధవారం నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్.సి.సి. విద్యార్థులు, తొక్కిసలట జరుగకుండా విధులను నిర్వహించారు. భక్తులు ఇబ్బందులు పడకుండా అమ్మవారి దర్శనం చేసుకోడానికి రద్దీ లేకుండా, క్యూ లైన్లో క్రమబద్ధీకరణ చేస్తూ సహాయ పడ్డారు.ఎన్.సి.సి.కాలేజీ కమాండర్ ఐ.శివారెడ్డి మార్గనిర్దేశంలో తమ కళాశాల ఎన్.సి.సి. విద్యార్థులు చక్కగా పనిచేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. మధుసూదనవర్మ తెలిపారు.

యల్లంపాటి కోటేశ్వరబాబుకు సేవారత్న జాతీయ అవార్డు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ విని యోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబుకు జాతీయ స్థాయి సేవారత్న అవార్డు ప్రదానం చేశారు. విశాఖపట్నం నగరంలోని జిల్లా పరిషత్ భవనంలో ఇటీవల వరాహ వేంకటేశ్వర ఎడ్యుకేషన్, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వారు సంయుక్తంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు 2023వ సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయి అవార్డులు ప్రదానంచేశారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన యల్లంపాటి కోటేశ్వరబాబుకు ఈ అవార్డు అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా యల్లంపాటి కోటేశ్వరబాబు ఈ సేవారత్న అవార్డు అందుకు న్నారు. కోటేశ్వరబాబు ఎంతో కాలంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తు న్నారు. కొవిడ్-19వేళ శ్రీకాళహస్తిలో కోటేశ్వరబాబు సేవలను గుర్తించి గుంటూరుకు చెందిన ఓ స్వచ్ఛంధ సంస్థ వారు ఆంధ్రశ్రీ అవార్డు ప్రదానం చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే. కోటేశ్వరబాబు జాతీయ వినియో గదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. శ్రీకాళహస్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసి తన దాతృత్వాన్ని చాటు కున్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు నిత్యం ఆయన కృషి చేస్తూనే ఉంటారు. ఈయన సేవలను గుర్తించిన వరాహ వేంకటేశ్వర ఎడ్యుకేషన్, ఎన్ సీఆర్ సీ వారు సంయుక్తంగా కోటేశ్వర బాబును సేవారత్న అవార్డుకు ఎంపిక చేసి విశాఖలో ప్రదానం చేశారు. సేవారత్న అవార్డును అందుకున్న కోటేశ్వరబాబును నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య భాస్కరం, ఎన్ సీఆర్‌సీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీఎల్ నాగేశ్వరరావు, ఏపీ రాష్ట్ర ఛైర్మన్ బల్లా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి సేవారత్న అవార్డు అందుకున్న యల్లంపాటి కోటేశ్వర బాబును పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

నందిమంగళం దళితవాడ స్మశానానికి దారి కల్పించండి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలం తాసిల్దార్ కి నందిమంగళ గ్రామం 13వ వార్డు లో గత 30 సంవత్సరాలుగా ఆ స్మశానానికి దారి లేక మరణించిన వ్యక్తిని తీసుకు వెళ్ళేట ప్పుడు దారి లేనందున ఇరువైపులా పిచ్చి మొక్కలు చాలా ఇబ్బందికరంగా ఉన్నందున పుత్తూరు తాసిల్దార్‌కి వినతి పత్రం అందించడంతో వెంటనే తాసిల్దార్ స్పందించి సర్వే చేయించి స్మశానానికి దారి ఏర్పరచాలని తాసిల్దార్ ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వీడియో ఆర్గనైజేషన్ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ జశ్వీర్ వైస్ ప్రెసిడెంట్ సలీం డిస్టిక్ ప్రెసిడెంట్ సుధాకర్ వైస్ ప్రెసిడెంట్ పి.రాజగోపాల్ వై సెక్రెటరీ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్ తహశీల్దార్‌గా సుబ్రమణ్యం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ తహశీల్దార్ గా టీవీ సుబ్రమణ్యం బుధవారం బాధ్యతలు స్వీకరించారు.బుచ్చినాయుడు కండ్రిగ తహశీల్దార్ గా పనిచేస్తున్న ఆయన బదిలీపై తిరుపతి రూరల్ మండలంకు వచ్చారు.ఇక్కడ తహశీల్దార్ గా పనిచేస్తున్న లోకేశ్వరి చిన్నగొట్టిగల్లు మండలంకు బదిలీ అయ్యారు.బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తహసిల్దార్ టీవీ సుబ్రమణ్యం మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా కార్యాలయంలో తనను కలవాలని తెలిపారు.నూతనంగా తిరుపతి రూరల్ తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన టీవీ సుబ్రమణ్యంఎమ్మెల్యేచెవిరెడ్డిభాస్కర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందించారు.

పోలేరమ్మకు పట్టువస్త్రాలను సమర్పించిన శాసనసభ్యులు సంజీవయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట గ్రామదేవత శ్రీపోలేరమ్మ అమ్మవారు జాతర సంద ర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఆనవాయితీ ప్రకారం బుధవారం ఉదయం అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ దయతో, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అమ్మవారిని వేడుకున్నానన్నారు. సంజీవయ్యకు ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్ధయ్య ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆయన వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,కో-ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, కమిషనర్ శ్రీనివాసరావు, ఆలయకమిటీ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఏఐఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ సర్దార్ షఫీ హరన్

విశాలాంధ్ర - గూడూరు : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఏఐఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ సర్దార్ షఫీ హరన్ అన్నారు. బుధవా రం గూడూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశా లలో ఆల్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జూన్ 12వ తేదీకి ముందే పాలిటెక్నిక్ కళాశాలలో హాస్టల్ ప్రారంభిం చాలని ఆయన కోరారు. రక్తదానం చేసిన విద్యార్థులు, ప్రభుత్వాస్పత్రి వైద్యులు, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ సభ్యులు మహేంద్ర, గురు,శివ, శశి, మురళి, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాటరీవాహనం ఢీకొని బాలుడు మృతి

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతి జూ పార్కులో బుధవారం ఘటన బ్యాటరీ వాహనం ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే రాయల్ నగర్ కు చెందిన సుబ్బరత్నసుష్మ కుమారుడు ప్రణవ్ (3) ఆహ్లాదం కోసం సుష్మ ముగ్గురు సంతానం తో పాటు అన్న కుమారుడుతో జూ పార్క్ సందర్శించేందుకు వచ్చారు. జూ పార్కులో నున్న ఓ షాపు ముందు తల్లి చేయి పట్టుకుని నడుస్తున్న బాలుడిని బ్యాటరీ వాహనం ఢీకొన్నది. తీవ్ర రక్త స్రావం కావడంతో అక్కడే పని చేస్తున్న ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం లో రుయా ఆసుపత్రికి తరలింపు. పరీక్షించిన రుయా ఆసుపత్రి వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించి మార్చురీకి తరలిం చారు. బ్యాటరీ వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి అతి జాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని మృతి చెందిన బాలుడి తల్లిదండ్రులు, బంధువులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎంఆర్ పల్లి పోలీసులు తెలిపారు.

నివాళులు అర్పించిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి లోని ఎల్లంపాలెం ప్రాంతానికి చెందిన వైసిపి యువజన నాయకుడు,నేదురుమల్లి చిట్టేని యోగనంద మాతృమూర్తి ఉత్తరక్రియలు బుధవారం వారి ఇంటిదగ్గర జరుపుతున్న సందర్భంగా ఆంధ్రప్ర దేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరు పతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈ ఉత్తరక్రిలో పాల్గొని.. వారి యొక్క చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించి యోగనంద వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేదురు మల్లిని కలిసిన ఎస్ఐ

విశాలాంధ్ర - వెంకటగిరి : ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరిలోని వారి నివాసంలో వెంకటగిరి టౌన్ నూతనంగా బాధితులు స్వీకరించిన నరసింహారావు మర్యాదపూర్వకంగా కలిసినారు.